శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# ఇవన్నీ చిల్లర విమర్శలు, నేను పట్టించుకోను

- మంత్రి నారాయణ వెల్లడి



**నెల్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త –వైద్యం** వీఆర్ హైస్కూల్‌పై ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి మంత్రి నారాయణ ఘాటుగా స్పందించారు. వైసీపీవి అర్థంలేని ఆరోపణలంటూ మండిపడ్డారు. పనీ పాట లేక పనికిమాలిన విమర్శలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాపై మాట్లాడేందుకు ఏమి లేకపోవడంతో వీఆర్‌సీ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చదివిన వీఆర్సీని అభివృద్ధి చేస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారని వైసీపీ నేతలను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. పేద పిల్లలకు అన్ని సదుపాయాలతో ఉచితంగా విద్యను అందించడమే తన లక్ష్యమన్నారు. అందులో భాగంగానే నారాయణ విద్యాసంస్థలకు చెందిన మెటీరియల్ సైతం ఇచ్చామని వ్యాఖ్యానించారు. వీఆర్సీ హైస్కూల్‌ను చూసిన తర్వాత మంత్రి నారా లోకేష్ మంగళగిరిలో కూడా ఓ స్కూల్ని ఆధునీకరిస్తున్నారని స్పష్టం చేశారు. ఎవరెన్ని విమర్శలు చేసినా, వీఆర్ హైస్కూల్ తరహాలో అన్ని స్కూళ్లను అభివృద్ధి చేస్తానన్నారు. ఇలాంటి చిల్లర విమర్శలు చేస్తే 11 స్థానాల నుంచి వైసీపీకి జీరోకి పడిపోవడం ఖాయమని స్పష్టం చేశారు.

## డంపింగ్ యార్డు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దుతాం

- మంత్రి నారాయణ
- అల్లీపురం డంపింగ్ యార్డును అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి
- గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వ సంపదగా ఉంచి పోయింది
- అక్టోబర్ 2, 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను చెత్త విముక్త గ్రీన్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే చర్యలు చేపడతాం



**నెల్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త –వైద్యం** రానున్న మూడు సంవత్సరాల వ్యవధిలో దేశంలో ఎక్కడా లేని విధంగా డంపింగ్ యార్డు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. అల్లీపురంలో తొమ్మిదో డివిజన్‌లో ఉన్నడంపింగ్ యార్డును ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 2, 2024 న స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈ సంవత్సరం అక్టోబర్ 2, 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను చెత్త విముక్త గ్రీన్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వం సంపదగా ఉంచి పోయిందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు 65 లక్షల టన్నుల చెత్తను తొలగించడం జరిగిందన్నారు. రోజుకు 26 వేలు టన్నుల చెత్తను వేయడం జరుగుతుందని దానిని రోజుకి 30వేల టన్నుల చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపట్టినట్లయితే లక్ష్యాలను చేరుకోవడం జరుగుతుందన్నారు. మూడు ప్రదేశాల్లో డంపింగ్ యార్డులు ఉన్నాయన్నారు. అల్లీపురం, దొంతాలి వద్ద రెండు చెత్త డంపింగ్ యార్డులు ఉన్నాయని ఆయన అన్నారు. సెప్టెంబర్ నాటికల్లా డంపింగ్ యార్డులలో చెత్తను నివారించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుంటూరు, విజయవాడ వంటి నగర ప్రదేశాల్లో డంపింగ్ యార్డు లేవని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు రెండు మాత్రమే పని చేస్తున్నాయని ఆయన తెలిపారు. కొత్తగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా టెండర్లు త్వరలో పిలవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, నగర పాలక సంస్థ కమీషనర్ నందన్, రెవెన్యూ డివిజన్ అధికారి అనూష, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ కువ్వరపు నాగేశ్వరరావు, సుబ్బలక్ష్మీ, శివతేజ, శ్రీహరి ప్రసాద్, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

సీఎంను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, ఆగష్ట్ 8, ప్రభాతవార్త:** ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని శుక్రవారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించి, వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కందుకూరుకు ఉత్తర బైపాస్ రోడ్డు నిర్మాణం, మున్సిపాలిటీకి కేటాయించిన 50 కోట్ల నిధులు మరియు వాటి అభివృద్ధి పనులు, గుడ్లూరు మండలం చినలాటరిపి వద్ద హార్టికల్చర్ కాలేజీకి శాశ్వత భవనాల కోసం నిధులు మంజూరు, వలేటివారిపాలెం నుంచి లింగసముద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విన్నవించారు. ముఖ్యమంత్రి స్పందించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారనీ ఆయన తెలిపారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో భక్తులకు తాంబూలాలు

అందజేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త–విద్య :** వరలక్ష్మి వ్రతం సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారి ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అనంతరం 1,116 మంది మహిళా భక్తులకు తాంబూలాలు అందజేశారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఆగస్టు 8, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 17715 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 38.100 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 300, ఎన్ఎఫ్‌సికి 370, పెన్నా డెల్టాకు 2750, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 93.702 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# వర్చువల్ విధానం ద్వారా పట్టాలు పంపిణీ చేయనున్న

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



- నెరవేరబోతున్న భగత్‌సింగ్ కాలనీ వాసుల చిరకాల వాంఛ
- పట్టాల పంపిణీ మహోత్సవానికి ఖరారైన ముహూర్తం
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముందుకు వెళ్తున్నాం
- మంత్రి నారాయణ
- భగత్ సింగ్ కాలనీ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాం
- 1400 పట్టాలుగాను తొలి విడతలో 650 పట్టాలు అందజేయనున్నాం
- ఎన్నికల హామీ ఇచ్చినట్టు ప్రతి హామీని నెరవేరుస్తున్నాం
- తల్లికి వందనం కింద 67 లక్షల మందికి పది వేల కోట్లు ఒకే సారి జమ చేశాం
- 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం
- డిసెంబర్ నాటికి టిడ్కో గృహాలు మంజూరు చేస్తాం

**నెల్లూరు, ఆగష్ట 8 ప్రభాతవార్త– వైద్యం** రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు రెండు కళ్ళుగా భావించి ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక 54వ డివిజన్‌లోని భగత్ సింగ్ కాలనీలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వర్చువల్ విధానంలో పట్టాలు పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికి సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత 30, 40 సంవత్సరాలు గా భగత్ సింగ్ కాలనీలో ప్రజలు ఎటువంటి పట్టాలు లేకుండా జీవిస్తున్నారని అన్నారు. మొత్తం 1400 పట్టాలకు గాను సుమారుగా 650 పట్టాలను అందజేయనున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ధృవపత్రాలపై బ్యాంకు రుణాలు రాక చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అంతే కాకుండా చాలా మందికి బ్యాంకు లోన్ తీసుకున్నట్లుగా గుర్తించారని వారందరికి సంబంధించి 144 కోట్ల రూపాయలను జమ చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన పట్టాలను త్వరలో అందిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికి పింఛన్లను 3000 రూపాయల నుండి 4 వేలకు పెంచడం జరిగిందని అదే విధంగా అంగవైకల్యం కలిగిన వారికి రూ.6వేలు, శాశ్వత చికిత్స పొందుతున్న వారికి రూ.15వేలు అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద 67లక్షల మందికి పది వేల కోట్ల రూపాయలు ఒకే సారి జమ చేయడం జరిగిందన్నారు. ఆగష్టు 15 తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో తెలిపిన విధంగా మెగా డీఎస్సీ నిర్వహించామని అర్హత పొందిన వారికి త్వరలో ఉద్యోగ పత్రాలను అందించనున్నామని ఆయన తెలిపారు. ప్రతి మహిల కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించే విధంగా టిడ్కో గృహాలను మంజూరు చేయనున్నామన్నారు. 430 చదరపు అడుగులు ఆ 365 చదరపు అడుగుల గృహాలను డిసెంబర్ నాటికి చేయడం జరుగుతుందన్నారు. భగత్ సింగ్ కాలనీ వద్ద పలు ప్రాంతాలను సంద ర్శించి అవసం ామైన చర్యలు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, కమీషనర్ నందన్, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 53,54 డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జీ జహీర్, నెల్లూరు నగర కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు జమీర్, 54వ డివిజన్ అధ్యక్షులు షాహిద్, యూనిట్ ఇన్‌ఛార్జీ ఖాదర్ భాషా, యువత అధ్యక్షులు ముస్తాక్, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోషన్ 2.0 లబ్ధిదారుల గుర్తింపు కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను తెచ్చింది వాస్తవమేనా?

- లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్న
- సమాధానం ఇచ్చిన కేంద్ర సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్



**నెల్లూరు రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషన్ 2.0 కింద లబ్ధిదారుల గుర్తింపు కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. పోషన్ ట్రాకర్ యాప్‌లో ఆధార్ ఆధారిత ప్రామాణీకరణలో ఎదురవుతున్న ఇబ్బందులు, గ్రామీణ/గిరిజన ప్రాంతాలలో నెట్‌వర్క్ సమస్య వంటి అంశాలపై ఆరా తీశారు. యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్న పిల్లల ఫోటోల వల్ల పిల్లల గోప్యతపై వివరాలు కోరారు. అలాగే టేక్ హోమ్ రేషన్ అమలుపై పలు ప్రశ్నలు వేశారు. ప్రభుత్వం నీళిళీ నిబంధన అమలును నిలిపివేయాలని/సమీక్షించాలని నిర్ణయించిందా అని వివరాలు ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. పోషకాహార లోపం సవాళ్లను అధిగమించడానికి 15వ ఆర్థిక సంఘం సూచనలతో అంగన్‌వాడీ సేవలు, పోషణ్ అభియాన్ సేవలు పోషన్ 2.0 (మిషన్ పోషన్ 2.0) కింద విలీనం చేయబడ్డాయన్నారు. ఇందులో నమోదు చేసుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని చెప్పారు.ఈ మిషన్ కింద జాతీయ ఆహార భద్రతా చట్టం షెడ్యూల్2లో ఉన్న పోషకాహార నిబంధనలకు అనుగుణంగా పోషకాహారం అందించబడుతుందని చెప్పారు. ఈ నిబంధనలు జనవరి 2023లో సవరించబడ్డాయని, పాత నిబంధనలు ఎక్కువగా కేలరీలనిర్దిష్టంగా ఉండేవని, అయితే, సవరించిన నిబంధనలు నాణ్యమైన ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు సూక్ష్మపోషకాలను అందించేలా తీర్చిదిద్దినట్లు వివరించారు.ఇక ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ మాడ్యూల్‌ను మొదట ఆగస్టు 2024 నెలలో పైలట్‌గా అమలు చేయబడిందని, అనంతరం డిసెంబర్ 2024లో దేశం అంతటా ఐచ్ఛిక ప్రాతిపదికన అమలు చేశామన్నారు. అప్పటి నుండి, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సిబ్బందికి ఆధార్ డేటాబేస్‌తో ముఖ గుర్తింపును నిర్వహించడానికి శిక్షణ ఇచ్చామన్నారు. అనంతరం జూలై 1, 2025 నుండి ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను అమలులోకి తెచ్చామన్నారు. ఎఫ్ఆర్ఎస్ మాడ్యూల్ పోషన్ ట్రాకర్ అప్లికేషన్‌లో భాగంగా అభివృద్ధి చేయబడిందని, లబ్ధిదారుడి స్థితిగతులను అంచనా వేసేందుకు ఈకెవైసి కూడా నిర్వహిస్తారన్నారు. ఇది ఒకసారి మాత్రమే జరుగుతుందని చెప్పారు. నెలవారీ ప్రాతిపదికన టేక్‌హోమ్ రేషన్ ప్రయోజనాలను పొందడానికి, ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ మోడ్‌లో ఫేస్ మ్యాచింగ్‌ను నిర్వహించవచ్చని, పదేపదే ఈకెవైసి అవసరం లేదన్నారు. తక్కువ డిజిటల్ కనెక్టివిటీ ఉన్న ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని ఆఫ్‌లైన్ మోడ్ ఫీచర్‌ను అభివృద్ధి చేశామని, తక్కువ ఎండ్ వెర్షన్ ఫోన్‌లకు కూడా ఫేషియల్ రికగ్నిషన్ ఫీచర్ అమలు అవుతుందని సమాధానం ఇచ్చారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బాల్ ఆధార్‌లో ఎటువంటి బయోమెట్రిక్ డేటా ఉండదు కాబట్టి 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న పిల్లలకు, తల్లి/తండ్రి/సంరక్షకుల ఫేస్ రికగ్నిషన్ చేయబడుతుందన్నారు. ఆగస్టు 5, 2025 నాటికి, టేక్ హోమ్ రేషన్ కోసం నమోదు చేసుకున్న 4.91 కోట్ల మంది అర్హతగల లబ్ధిదారులలో 3.69 కోట్ల మంది లబ్ధిదారుల ఫేస్ క్యాప్చరింగ్, ఈకెవైసి పూర్తయినట్లు వివరించారు. పోషన్ 2.0 వ్యవస్థలో వివిధ డేటా రక్షణ భద్రతా చర్యలు పాటిస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. లబ్ధిదారుని డేటా రక్షణ ప్రోటోకాల్‌లకు లోబడి ఉంటుందని చెప్పారు. ముఖ ధృవీకరణకు సంబంధించిన అన్ని అభ్యర్థనలు, ప్రతిస్పందనలు తర్వాత ఎన్‌క్రిప్ట్ అయి ట్యాంపరింగ్ కాకుండా సురక్షితంగా ఉంటుందన్నారు. ఉపయోగించే డివైజ్‌లో ఎలాంటి చిత్రాలు లేదా డేటా శాశ్వతంగా నిల్వ చేయబడదని స్పష్టం చేశారు. లబ్ధిదారుల డేటా బహిరంగంగా అందుబాటులో ఉండదని, కేవలం ధృవీకరణ కోసం అధికారిక సిబ్బందికి అందుబాటులో ఉంటుందన్నారు. పోషన్ ట్రాకర్ అప్లికేషన్‌ను సాధారణంగా అంగన్‌వాడీ వర్కర్లు ఉపయోగిస్తారని, ఇతరులకు దీనితో ఎలాంటి ప్రమేయం ఉండదని వివరించారు.

# మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- మంత్రి నారాయణ
- మైపాడు గేట్ వద్ద స్మార్ట్ సిటీలో ఏర్పాటు చేస్తున్న కంటైనర్లను పరిశీలించిన మంత్రి
- మెప్మా మహిళలకు సొంత నిధి నుండి ప్రతి మహిళకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి
- మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపిన మెప్మా మహిళలు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
- మంచి చేస్తుంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఓర్వలేక పోతుంది



**నెల్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త – వైద్యం** మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఇందులో భాగంగా మైపాడు గేట్ స్మార్ట్ సిటీలో ఏర్పాటు చేస్తున్న కంటైనర్లను మంత్రి నారాయణ పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తమ ఆర్థికాభివృద్ధికి షాపులు కేటాయించి, లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంత్రికి మెప్మా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. నెల్లూరు సిటీలో 1000 మంది మెప్మా మహిళలకు షాపులు కేటాయించాలన్నది తమ లక్ష్యమని.. అందులో భాగంగానే తొలి విడతలో 240 షాపులు ఆమోదం తెలిపామన్నారు. 120 షాపులు ఈ నెలలోనే ప్రారంభిస్తామని, ఒక్కో షాపు ఏర్పాటుకు నాలుగు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. మెప్మా కార్పొరేసన్‌ల నుంచి రెండు లక్షలు సబ్సిడీ వస్తుందని, రెండు లక్షలు బ్యాంకు రుణం ఇస్తుందన్నారు. షాపులు తీసుకొన్న మహిళలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు సొంత నిధి నుండి ఇస్తానన్నారు. బ్యాంకులోను లక్ష రూపాయలే ఉంటుందన్నారు. చెన్నై బర్మబజార్‌లో వ్యాపారులను పరిశీలించేందుకు మెప్మా మహిళలను పంపించామన్నారు. ఈ ఐదేళ్లలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని ఘంటా పథంగా తెలిపారు. వెయ్యి మందికి నా కుటుంబం నుంచి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను తూచా తప్పక అమలు చేస్తామని ఆర్థిక పరిస్థితి భాగా లేకపోయినా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామన్నారు. మంచి చేస్తుంటే వైసిపి ఓర్వలేకుందని, పని లేక కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారన్నారు.. నేను మాటలు మత్రిని కాదని చేతల మంత్రిని నారాయణ తెలిపారు. ఎవరెన్ని చేసినా అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతాను అన్నారు. కమీషనర్ నందన్‌తో పాటు టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, లెక్కల వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, శేషమ్మ, రత్నమ్మ, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకును ఢీకొట్టిన మినీ వెహికల్ డ్రైవర్ మృతి



**ఉలవపాడు, ఆగష్టు 8, ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై శుక్రవారం వీరేపల్లి క్రాస్ రోడ్డు జంక్షన్ సమీపంలో వెంచర్ వద్ద నేషనల్ హైవే ఎన్‌హెచ్16 రోడ్డు మీద తమిళనాడు నుంచి విజయవాడ వైపు అశోక్ లేలాండ్ కంపెనీకి చెందిన మినీ వెహికల్ టీఎన్ 31 5318 మినీ వెహికల్ డ్రైవర్ మహమ్మద్ రియాజ్ పాండురంగ నగర్ టీఎన్ స్ట్రీట్ నేషనల్ హైవే అథారిటికి చెందిన వాటర్ ట్యాంక్ రోడ్డు మధ్యలో ఉన్న చెట్లకు నీళ్లు పోస్తున్న సమయంలో వెనుకవైపున ఢీ కొట్టుకొని అశోక్ లేలాండ్ బండికి చెందిన డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందాడని స్థానిక ఎస్సై కే.అంకమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం

**బిట్రగుంట ఆగష్టు 8 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారి సన్నిధిలో శుక్రవారం వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో మహిళలు సామూహికంగా పాల్గొని ఈ వ్రతంను ఆచరించారు. ఆలయ ఈఓ రాధాకృష్ణ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

## పోలీసుల అదుపులో మండల వైసీపీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి



**కోవూరు, ఆగసు8 ప్రభాతవార్త :** కోవూరు మండల వైసీపీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డిని గురువారం రాత్రి నెల్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా జరిగిన పలు అంశాలపై నెల్లూరు పోలీసులు అనూప్‌రెడపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ మేరకు ప్రస్తుతం అనూప్‌రెడ్డి పోలీస్ కస్టడీలో ఉన్నట్లు సమాచారం.

## వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా అన్నదానం



**కోవూరు, ఆగసు8 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న లక్ష్మీ పార్వతి వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ అకాడమి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి సతీమణి దివంగత విజయలక్ష్మి జయంతిని పురస్కరించుకుని వృద్ధులందరికీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అకడమీ నిర్వాహకులు మాట్లాడుతూ విజయలక్ష్మి జయంతిని పురస్కరించుకుని ఈ వృద్ధుల ఆశ్రమంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ స్వామి, జగదీష్ స్వామి, తదితరులు ఉన్నారు.

## నాగవరపమ్మకు ప్రత్యేక పూజలు



**కోవూరు, ఆగసు8 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో శ్రావణమాస వరలక్ష్మి వ్రతం పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేక పూజలు నిర్వహించి అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ దంపతులు ఈ పూజలో పాల్గొని రుత్వికుల ఆశీర్వాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చుంచులూరులో ఘనంగా శ్రీఇంద్రాక్షి అమ్మవారి తిరునాళ




**మర్రిపాడు, ఆగష్టు8, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు గ్రామంలో వెలసియున్న శ్రీ ఇంద్రాక్షి అమ్మవారి తిరునాళ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రకాల హోమాలు , పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీవ్రతాన్ని మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం పొంగళ్ళు పెట్టారు. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ తిరునాళ్ళ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

## నేడు మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ కోత

**బిట్రగుంట ఆగష్టు 8 ప్రభాతవార్త :** బోగోలు మండల విద్యుత్ వినియోగదారు లకు రెండవ శనివారం వారం సందర్బంగా మండల పరిధిలో ఉన్న చెంచులక్ష్మి క్ష్మపురం, రి.శి. గూడూరు, వడ్డీ పాలెం, ముంగమూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల మరియు లైన్ ల మీద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు 33 రీజు లైన్ నందు ఇన్సులేటర్ లు మార్చే కార్యక్రమం ఉన్నందున ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్సకో ఏఈ జడరాయ తెలిపారు. కావున తమ శాఖకు సహకరించాల్సినదిగా కోరారు.

## రంగనాథస్వామి ఆలయ ఘాట్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ

**– రంగనాథస్వామి ఆలయ ఘాట్‌ను ఆధునీకరిస్తాం – గత ప్రభుత్వం ఆలయ ఘాట్ పనులు ఆపేసింది**
**– త్వరలోనే ఘాట్ పనులు చేపట్టి ఆధునీకరిస్తాం – డిసెంబర్ కల్లా ఘాట్‌ను సిద్ధం చేస్తాం**
**– చక్కటి వాతావరణంలో బోటింగ్ ఏర్పాటు చేస్తాం – ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం**



**నెల్లూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త – వైద్యం :** రానున్న మూడు నెలల కాలం పరిధిలో 52డివిజన్లోని పినాకిని పార్క్‌ని, పొట్టేపాలెం వరకు అభివృద్ధి పరిచి 45,46,48,49 డివిజన్ ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం రంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఘాట్ ఏర్పాటు పనులను ఆయన పరిశీలించి అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంక్రీట్ వాల్ ఏర్పాటు పురోగతిలో ఉందని, అదే విధంగా పార్కులో బోట్ షికార్‌తో పాటు వాటర్ స్పోర్ట్స్‌ని కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయడానికి చర్య చేపట్టడం జరిగిందన్నారు. రంగనాయక స్వామి టెంపుల్‌లో పూజారులు తెలిపిన విధంగా నీరు నిలబడకుండా ఉండే విధంగా ఐదు లక్షల రూపాయల లోపు పనులు ఉన్నాయి. సోమవారం నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. పట్టణంలో డ్రైనేజీ, తాగునీటి పనులకు 165 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా రంగనాయకుల స్వామి గుడిలో అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఘాటు పనులను ఆపివేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, ప్రెసిడెంట్ వెంకయ్య యాదవ్, కపిరా రేవతి, కపిరా శ్రీనివాసులు, నారా శ్రీనివాసులు, టీడీపీ ముఖ్య నేతలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 25.481 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),ఆగష్టు8ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో శుక్రవారం ఉదయం నాటికి జలాశయంలో 25.481 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 4100 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1475 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు చొప్పున మొత్తం 1575 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## సంతాన లక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు



**ఉదయగిరి, ఆగష్టు 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి బీసీ కాలనీకి ఆనుకొని ఉన్న సంతానలక్ష్మీ అమ్మవారికి వరలక్ష్మీ వ్రతం సందర్భంగా దేవస్థానంలో అర్చకులు లోకాశర్మ ఆధ్వర్యంలో శుక్రవారం విశేష పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించి నైవేద్యాలు సమర్పించారు. దాతల సహకారంతో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంతాన లక్ష్మీ అమ్మవారికి మహి ళలు వరపడేందుకు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరిం చారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు



**ఉదయగిరి, ఆగష్టు 8, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని వెంగళరావు నగర్‌లో శుక్రవారం ట్రాన్స్‌ఫార్మర్‌లో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో స్థానికులలో ఆందోళన నెలకొంది. అప్రమత్తమైన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేశారు. వారు ఈ ఘటన స్థలాన్ని చేరుకొని వెంటనే మరమ్మత్తులు చేపట్టారు. తరువాత యధాతథంగా కరెంటు గ్రామాలకు వదిలారు.

## మన్నేటికోటలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన



**ఉలవపాడు, ఆగష్టు 8, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వీపీఆర్ ట్రస్టు ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని సర్పంచ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమ్మిరి వంశీకృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాషాయమయంగా మారిన ఉదయగిరి



**ఉదయగిరి, ఆగష్టు 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని ప్రధాన వీధులు కాషాయమయంతో నిండిపోయి శనివారం ఉదయం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరగనున్న శ్రీ శ్రీనివాస కళ్యాణం మహోత్సవానికి ఏర్పాట్లు దాదాపు పూర్తిగా వచ్చాయని శ్రీ వారి కళ్యాణ మహోత్సవానికి ట్యాంక్ బండ్ నుంచి ప్రాచీన రంగనాయకుల ఆలయం వరకు లైటింగ్ కాంతులతో పాటు కాషాయమయంతో ప్రధాన రహదారులలో కాషా యం జెండాలన దేవుని ఫొటోలతో ఉదయగిరి నిండినది శ్రీవారి కళ్యాణ మహోత్సవానికి అంగరంగ వైభవ ంగా జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

## పెద్దపల్లిపాలెంలో ప్రజాసత్తా మహిళా కమిటీ ఏర్పాటు



**ఉలవపాడు, ఆగష్టు 8, ప్రభాతవార్త :** కరేడు పంచాయతీ పెద్దపల్లిపాలెం గ్రామంలో ప్రజాసత్తా గ్రామ మహిళ్యా కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పాలెం గ్రామంలో ప్రజా సత్తా గ్రామ మహిళా అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రజా సత్తా వ్యవస్థాపక, అధ్యక్షులు పులగర శోభనబాబు మాట్లాడుతూ మహిళా సాధికారితకు,మహిళా సంక్షేమ, అభివృద్ధి కొరకు ప్రజా సత్తా 2004 నుండి పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక, ఆరోగ్య, ఉపాధి, విద్య, వైద్య సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనితీరుకు ప్రజాసత్తా అభినందనలు తెలియజేశారు. అధ్యక్షులుగా సిగనం నాగమణి, ఉపాధ్యక్షులు పల్లిపాటి గోవిందమ్మ, కార్యదర్శి పల్లిపాటి పద్మ, సహాయ కార్యదర్శి పీత కుమారి, కోశాధికారి పల్లిపాటి వెంకటేశ్వరమ్మ, కన్వీనర్ గొల్లపోతు కృపావతి, కో కన్వీనర్ సంఖ్య యేసు దాయమ్మ, జనరల్ సెక్రటరీ పల్లిపాటి అంజమ్మ, కో ఆర్డినేటర్ వల్లభుని చాముండేశ్వరి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గల్లపోతు గోవిందమ్మ, జి.నారాయణమ్మ,కొక్కిలగడ్డ లక్ష్మీలను పులగర శోభనబాబు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసత్తా నాయకులు పి.బాలవర్ధి, పి.వెంకయ్య, పి.పోలయ్య, ఎస్.జాలయ్య, పి.రమణయ్య, వి.చిన్న వెంకటేశ్వర్లు, గొల్లపోతు వెంకట స్వామి తదితరులు పాల్గొని ఎంపికైన మహిళా కమిటీ నాయకులకు అభినందనలు తెలిపారు.

## నగరం పై పట్టు బిగించిన మంత్రి నారాయణ

**పార్కుల ఆధునీకరణ పనులను పరిశీలించిన మంత్రి పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి**
**చిల్డ్రన్స్ పార్క్ లో 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ప్లే ఎక్విప్మెంట్ను ప్రారంభించిన మంత్రి నారాయణ**
**ప్రభుత్వానికి చెందిన సెంటు భూమిని కూడా అన్యాక్రాంతం కానివ్వం**
**చిల్డ్రన్స్ పార్క్ న్యూ మోడల్ పార్కుగా తీర్చిదిద్దుతాం ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**




**నెల్లూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త–వైద్యం :** అభివృద్ధి ధ్యేయంగా నెల్లూరులో మంత్రి నారాయణ పట్టు బిగించారు.. నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు..మొదటగా బోడిగాడి తోట, బంగ్లాతోట ,బలభవన్ ,రేబాల వీధి ,ఎన్టీఆర్ నగర్ వాటర్ ట్యాంక్ ,మూడు జెండాల సెంటర్ ,ఎంఎస్ఎం పార్కుల ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు..పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టర్లను దిశా నిర్దేశం చేసి ఆదేశాలు జారీ చేశారు.అనంతరం చిల్డ్రన్స్ పార్కులో 25 లక్షలతో ఏర్పాటు చేసిన ప్లే ఎక్విప్మెంట్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు..ముందుగా ఆయనకు రాష్ట్ర నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.చిల్డ్రన్స్ పార్క్ లో పర్యటించారు.భారీ ప్లే ఎక్విప్ మెంట్ ఏర్పాటు చేసిన మంత్రికి చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.ఇచ్చిన మాటప్రకారం 25 లక్షలతో ప్లే ఎక్విప్ మెంట్ ఏర్పాటు చేశామని..నగరంలోని 54 డివిజన్ లలో పార్కుల అభివృద్ధిని కన్సల్టెన్సీకి అప్పచెబుతానాని తెలిపారు..మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయమని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.అన్ని పార్కులను సుందరీకరిస్తామని..చిల్డ్రన్స్ పార్కును మోడల్ పార్కుగా తీర్చిదిద్దు తామన్నారు.లేఅవుట్ లలో ప్రభుత్వానికి చెందిన సెంటు భూమిని కూడా అన్యాక్రాంతం కానివ్వంమని తెలిపారు.గతప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నా మన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తామని.సిటీ ,రూరల్ లో మేము చెప్పిన ప్రతీ మాటని నిలబెట్టు కొంటామన్నారు.అనంతరం కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడారు.మంత్రి చొరవతో సిటీ ,రూరల్ నియోజక వర్గాల్లో అభివృద్ధి పరుగులు తీస్తోందిని.వీఆర్ హైస్కూల్ అడ్మిషన్లు పారదర్శకంగా చేసారన్నారు రాష్ట్రంలోనే మోడల్ స్కూల్ గా నిలబెట్టారని హర్షం వ్యక్తం చేశారు.కొంతమంది కావాలని విమర్శలు చేస్తు న్నారని.వాటిగురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.వాస్తవాలు ప్రజలకు తెలుస¯న్నారు. పార్కుల స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చేసిన ఘనత మంత్రి నారాయణ గారికె దక్కుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ నేత వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి ,నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు ,కార్పొరేటర్లు ,పార్టీ డివిజన్ ప్రెసిడెంట్లు ,క్లస్టర్ ఇంచార్జిలు ,టీడీపీ నేతలు పాల్గొన్నారు .

## మున్సిఫల్ శాకా మంత్రిని కలిసిన దళిత నాయకులు సూదల రమణయ్య



**బుచ్చి ఆగష్టు 8 ప్రభాతవార్త :** మున్సిఫల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణను దళిత నాయకులు సూదల రమణయ్య కలిశారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కట్టుబడిపాళెంలో పలు సమస్యలపై ఆనకు వినతి పత్రం సమర్పించారు.మంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు రమణయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మంత్రికి శాలువ కప్పి సన్మానించారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన శిలాఫలకాలు ధ్వంసం




**ఖకావలి, ఆగస్టు.8 ప్రభాతవార్త :** గత వైసిపి పాలనలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన పైలాన్ శిలాఫలకాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం జరిగింది కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో గత వైసిపి పాలనలో కావలి మండలంలోని పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన శిలాఫలకాలను అప్పటి కావలి శాసనసభ్యులు ఆధ్వర్యంలో మంత్రులు పైలాన్ ను ఆవిష్కరించడం జరిగింది. గత రెండు రోజుల క్రితం పైలాన్ కు సంబంధించిన శిలా పలకాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కొంత దూరంలో పడవేయడం జరిగింది విషయం తెలుసుకున్న కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ కొంతమంది టిడిపి నాయకులతో శుక్రవారం సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు వైసిపి పాలనలో కావలి రూరల్ మండలం లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన పైలాన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పైలాను వైసీపీ నాయకుల వెంచర్లకు ఎక్కడ అడ్డం వస్తాయోనని వీటిని తొలగించి దూరంగా వేయడం జరిగిందని తెలియజేశారు ఇది ఎక్కడ బయటపడుతుందోనని దాన్ని తమ మీద రుద్దే ప్రయత్నంప్రయత్నం వైసీపీ నాయకులు చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు దీనిపై కావలి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రభుత్వం వారు వెంటనే స్పందించి పైలన్ ను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షి ంచాలని ఆయన కోరారు.

## కళ్యాణ మండపం ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**ఉలవపాడు, ఆగష్టు 8, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం చాగొల్లు గ్రామంలో వడియ రాజుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండప ంను కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ముందుగా గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ కలిసి కళ్యాణ మండపం నిర్మించుకోవటం శుభపరిణామం అని తెలిపారు. చాగొల్లు గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసులు, వర్ధినేని శ్రీనివాసులు, కడియాల సుబ్బారావు, రావి మహేష్, వల్లూరి కొండపనాయుడు, కారసాల అంకపనాయుడు, గుంజి వెంకటరమణయ్య, కుంచాల శ్రీనివాసులు, తన్నీరు వెంకట రమణయ్య, ఉప్పుటూరి అంకారావు, గుంజి సుబ్బారావు, తన్నీరు శ్రీనివాసులు, ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పకృతి సౌందర్యం సాయం సంధ్య వేళ దిగి వెళుతున్న సూర్యుడు నింగి నేలలు ఆకాంతిలో ప్రకృతి సౌందర్యాన్ని సాక్షాత్కరిస్తున్న ఇలా ఆకాశానికి ఎదిగిన వృక్షాలను.. పొలంలోని జలం అద్దం పడుతోంది

## ప్రకృతి సహజ సౌందర్యం ప్రతి ఒక్కరిలో ఆనందం






ఫోటోలు : నంద మాల్యాద్రి

## ప్రత్యేక అలంకరణలో వింద్యాపరమేశ్వరి అమ్మవారు



**వింజమూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త :** :వింజమూరు నైరుతి దిక్కున కొండపై వెలసి యున్న శ్రీ వింధ్యాపరమేశ్వరి ఆలయంలో వర లక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. చుట్టూ పర్వత శ్రేణులు మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో అమ్మవారు విశిష్ట అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నడిమూరు యూత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారికి పూజలు నిర్వహిస్తూ, వచ్చే భక్తులకు భారీ అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భజన భక్త బృందంతో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా కోలాటం వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, నడిమూరు బూత్ పాల్గొన్నారు.

## బీజేపీ నేతల వినతితో ముత్తుకూరు , గూడూరు బస్సు సౌకర్యం



**ముత్తుకూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త:** ముత్తుకూరు, గూడూరు మార్గంలో బస్సు సదుపాయం కల్పించాలని మండల బీజేపీ అధ్యక్షులు సంపత్ కుమార్ సన్నారెడ్డి సురేషరెడ్డిని కోరారు. ఆయన వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులతో చర్చించి ఈ మార్గంలో బస్సు సర్వీస్ ఏర్పాటు చేశారు. దీంతో ముత్తుకూరు ప్రజలు తరపున, మండల బీజేపీ పార్టీ తరపున ఆయన సురేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాకుంటూరు రవీందర్ రెడ్డి, ఈపూరు శివ, సాయిరెడ్డి, విజయ్, శ్రవణ్, పవన్, భార్గవు, వెంకటేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీవ్రతం



**ఆత్మకూరు, ఆగస్టు8, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పర్యవేక్షణలో అర్చకులు గౌతం స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తితో పూజను నిర్వహించారు. ఆలయ పూజారులు చెప్పిన విధంగా మహిళలు లక్ష్మీదేవికి ఫల , పుష్పాలను సమర్పిస్తూ కలశానికి నూతన వస్త్రాన్ని చుట్టి దానిపై కుంకుమ, పసుపు, గంధం ను చల్లుతూ పూజారితో కలిసి మంత్రాలు చదువుతూ భక్తితో అమ్మవారిని పూజించి సామూహిక వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో పూజారులు ఈ వ్రతాన్ని నిర్వహిస్తూ వ్రతం విశిష్టతను వివరించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కీటకజనిత సీజనల్ వ్యాధులపై అవగాహన



**కావలి, ఆగష్టు8, ప్రభాతవార్త:** ఫ్రైడే, డ్రైడే సందర్భంగ కావలి పట్టణం రాజీవ్‌నగర్ ఆరోగ్యకేంద్ర పరిదిలోని బొమ్మరెడ్డి ఒకటి సచివాలయ పరిధిలో కొత్త మసీదు ప్రాంతం మరియు వెంగళ్‌రావ్‌నగర్ ఆరోగ్యకేంద్ర పరిదిలోని వెంగళ్‌రావునగర్ ప్రాంతాలలో శుక్రవారం నెల్లూరు సహాయ మలేరియ అధికారి సి నాగార్జునరావు పాల్గొని కీటకజనిత వ్యాధులు మరియు సీజనల్ వ్యాధులగూర్చి వఅవగాహన కల్పించా రు. ఫ్రైడే, డ్రైడే ఆవశ్యకత మరియు వెక్టార్ కంట్రోల్ మరియు హైజీన్ ఆఫ్లో కొత్త ఇష్యు ప్రతి వారంలో సోమ లేద మంగళవారాలలో రైజ్ చేయాలని మరియు ఆశాలు ప్రతి 15 రోజుల లోపల ప్రతి ఇంటిని సందర్శించి లార్వా సర్వే నిర్వహించాలని తెలిపారు. లార్వా పెరుగుదలగూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షం పడనపుడు నీటి నిల్వలు ఎక్కువగ వృద్దిచెందుట తద్వార దోమలు అభివృద్దిచెందుతు జ్వరాలు పెరిగే అవకాశం వున్నందున లార్వ సర్వే ఖచ్చితంగ నాణ్యతతో చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కావలి ఎస్ యుఒ పి లక్ష్మీనరసయ్య, ఆరోగ్య సహాయకులు మధు, రమణయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## పలు గిరిజన ప్రాంతాలలోని పేదలకు అన్నదానం



**కావలి, ఆగష్టు8, ప్రభాతవార్త:** కావలి పట్టణ నివాసులు బూచి శ్రీనివాసుల సతీమణి స్వర్గీయ బూచి జయలక్ష్మ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగ కావలి పట్టణ పరిసరప్రాంతమైన బుడంగుంట గిరిజనకాలనీలోని పేదలకు సంయుక్తసేవాసంస్థ ఆద్వర్యంలో శుక్రవారం అన్నదానం చేశారు. మరోదాత బిట్రగుంటవాసి పాత్రికేయులు ప్రభావతి తండ్రి ప్రకాశం జిల్లా ఆకుల అలూరు వాసి విశ్రాంత రైల్వే గ్రేడ్‌వన్ ఆఫీసర్ స్వర్గీయ ఎస్ ఆనందరావు 11వ వర్ధంతి సందర్భంగ సంయుక్తసేవాసంస్థ ద్వార కావలి రూరల్ మండలం సర్వాయపాళెం గిరిజనకాలనిలోని పేదలకు భోజనం పాకెట్లు వితరణ చేశారు. ఈసందర్భంగ సంయుక్తసేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు తమ సంస్థద్వార బుడంగుంట కాలనీలోని పేదలకు సార్వాయపాళెం గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానంచేసిన బూచి శ్రీనివాసులు వారి కుటుంభ సభ్యులకు పాత్రికేయుల ప్రభావతికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్ర మంలో బూచి శ్రీనివాసుల కుమారులు మధుసూదన్‌రావు, నాగరాజారావులు వారి కుటుంభ సభ్యులు గొబ్బిళ్ళ కృష్ణయ్య, మేకా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రామలింగ చాముండేశ్వరి మహాదేవి ఆలయంలో పూజలు



**కోవూరు, ఆగసు8 ప్రభాతవార్త :** కోవూరులోని సత్రం వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చాముండేశ్వరి మహాదేవి ఆలయంలో శ్రావణమాసంలో వచ్చే వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ వ్రత కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వరలక్ష్మివ్రతం విధానాన్ని మహి ళా భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న వారికి ప్రధాన వితరణ కార్యక్రమం కూడా చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ పి. మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి మల్లికర్జున, తది తరులు ఉన్నారు.

## ప్రతి గ్రామంలో హర్ ఘర్ తిరంగా, హర్ ఘర్ స్వచ్ఛత స్వతంత్రతకా ఉత్సవ్ నిర్వహించాలి

**దగదర్తి, ఆగష్టు 8, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతంలో మేనేజింగ్ డైరెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ విజయవాడ వారి సూచనల మేరకు ఈనెల 8 నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా, హర్ ఘర్ స్వచ్ఛత స్వతంత్రతకా ఉత్సవ్ కార్యక్రమం ప్రతి గ్రామంలో జరుపుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో స్వచ్ఛంద మిషన్ జలజీవన్ మిషన్ గవర్నమెంట్ ఆస్తులు శుభ్రత, స్వచ్ఛ సుజన్ గావ్ ప్రతిజ్ఞలు అవగాహన కార్యకలాపాలు నీటి సంరక్షణ ఆగష్టు 15న జెండా ఎగరవేయుట కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామంలో పంచాయతీలలో సచివాలయంలో గ్రామస్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది అందరూ కలిసి జరపాలని తెలియజేశారు.

## క్విట్ ఇండియా ఉద్యయం ప్రారంభించబడిన రోజు జాతిపితాకు ఘన నివాళి



**బుచ్చి ఆగష్టు 8 ప్రభాతవార్త :** క్విట్ ఇండియా ఉద్యమం 1942 ఆగష్టు 8న ప్రారంభంచబడిన రోజు అని అందువల్ల ఆరోజు గుర్తు చేసుకుంటు బుచ్చిరెడ్డిపాళెంలోని గాంధీ ఆశయ సాధన కమిటి సభ్యులు అండగుండ వెంకట సుబ్బారావు, అడ్వికేట్ నరసింహరావు, వ్యాపారవేత్త దర్శి బాల నరసింహరావు, ఇనుగూరు సుబ్బారావు, ప్రభాకర్, చేపూరువెంకటేశ్వర్లు తదితరులు జాతిపిత మహాత్మగాందీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అండగుంట వెంకట సుబ్బారావు మాట్లాడుతు బ్రిటిష్ పాలకులు ఇచ్చిన మాట తప్పినందుకు నిరసనగా జాతిపిత మహాత్యాగాంధీ క్విట్ ఇండియా ఉద్యమానికి నాంది పలికారని ఆయన తెలిపారు. ఈ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని తారక మంత్రంగా దానిని నినదిస్తు ఉద్యమాన్ని ఉదృతంగా నిర్వహించారని ఆయన తెలిపారు. ప్రజలందరు కూడా జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని ఆయన కోరారు.

## శ్రీసంతాన లక్ష్మీ అమ్మవారికి బంగారు నేత్రములు బహకరణ



**ఉదయగిరి, ఆగష్టు 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి సంతాన లక్ష్మీ అమ్మవారి దేవస్థానమునకు వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని శ్రీ సంతాన లక్ష్మీ అమ్మవారికి శనివారం బద్వేల్ వాస్తవ్యులు టంగుటూరి శ్రీనివాసరావు ధర్మపత్ని శ్రీ లక్ష్మీ అమ్మవారికి రూ. 26000 విలువ గల బంగారు నేత్రములు అమ్మవారికి బహుకరించారు. వారి కుటుంబ సభ్యులకు శ్రీ సంతాన లక్ష్మీ అమ్మవారి దివ్య కృపా కటాక్షములు అందించగా కల అర్చకులు, దేవాలయ కమిటీ దీవెనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూజారి లోకశర్మ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వత్రం



**రాపూరు, ఆగష్టు8 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెల మడుగు సెంటర్‌లో వున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ మహా విష్ణువు ఆలయంలోని శ్రీ మహా లక్ష్మీ అమ్మవారి సన్నిధిలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పాలు, పెరుగు, నెయ్యి, తేనే, పంచదార, పసుపు, కుంకుమ వంటి వాటితో అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకారం నిర్వహించారు. తదుపరి ఆలయ ప్రదానార్చకుడు రామూ స్వామి ఆధ్వర్యంలో రాపూరులోని శ్రీ రామనాధేశ్వర స్వామి ఆలయం ప్రధానార్చకుడు కారంచేటి రామనాధేశ్వర శర్మ సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులకు వివరిస్తూ భక్తి శ్రద్ధలతో నిర్వహింప చేశారు. తదుపరి అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు. మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సామూహిక వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## పెంచలకోన లక్ష్మీనృసింహ స్వామి అన్నదానానికి రూ. 1,23,456 విరాళం



**పెంచలకోన(రాపూరు), ఆగష్టు8 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్య అన్నదానానికి శుక్రవారం రూ. 123,456 విరాళాన్ని స్వామి భక్తులు ఆందజేశారు. ఉదయగిరి వాస్తవ్యులు కప్పా పెంచల రాజు, వారి ధర్మపత్ని సరస్వతి గార్లు ఈ విరాళాన్ని స్వామి వారి అన్నదానానికి సంబందించి ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి ఆందజేశారు. స్వామి వారి అన్నదానానికి విరాళం అందించిన స్వామి భక్తులకు ఆలయ ఉప కమీషనర్ స్వామి వారి తీర్థ ప్రసాదాలను, చిత్రపఠాన్ని ఆందజేశారు.

## ఆధిలక్ష్మీ దేవి సన్నిధిలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం



**పెంచలకోన(రాపూరు), ఆగష్టు8 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టమహిషి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆస్థాన సేవ నిర్వహించారు. తదుపరి ఉదయం 10 గంటలకు స్వామి వారి ఉద్యాన వనంలో వున్న మండపంలో పెద్ద ఎత్తున వచ్చిన భక్తులతో కలసి సామూహిక వరలక్ష్మీ వ్రతం భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ప్రాకారోత్సవం నిర్వహించి ఆస్థాన సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణలు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకుడు గుండ్లూరు శశి స్వామి, వినోద్ స్వామి, ఇతర అర్చక స్వామలు పూజా, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

## అల్లూరు విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తులు

**అల్లూరు, ఆగస్ట్ 8 ప్రభాతవార్త:** అల్లూరు విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా అల్లూరు టౌన్ విద్యుత్ శాఖ ఏఈ మస్తాన్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## శ్రావణ శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు

**అల్లూరు, ఆగస్ట్ 8 ప్రభాతవార్త:** అల్లూరుపేటలో శివాలయం వీధిలో వెలిసి ఉన్న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేక పూజలు అభిషేకాలు అనంతరం ఆలయం వద్ద వరలక్ష్మి వ్రత పూజను శాస్త్రోహంగా అనంతయ్య స్వామి నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో వరలక్ష్మి వ్రత పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేడు కార్యకర్తలకు అందుబాటులో బుర్ర మధుసూదన్ యాదవ్



**కందుకూరు, ఆగస్ట్ 08, ప్రభాతవార్త:** పట్టణంలోని పామూరు రోడ్ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శనివారం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అందుబాటులో ఉంటారని కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11: 00 గంటల నుండి కార్యాలయంలో అందుబాటులో ఉంటారనీ నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు సమస్యలు తెలియజేయవచ్చునని తెలిపారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం

**నెల్లూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త – వైద్యం :** 33/11కేవీ రైతు బజార్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ ఎఫ్‌సీఐ కాలనీ, 11 కేవీ రామచంద్రపురం ఫీడర్ల నందు మరమ్మత్తుల కారణంగా రామచంద్రాపురం, ఎఫ్‌సీఐ కాలనీ, నజీర్ తోట, రాయపుపాలెం పరిసర ప్రాంతాల్లో ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 కేవీ వైఎంసీఏ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ కేబుల్ కలెక్టరేట్ ఫీడర్ నందు చెట్లకొమ్మల తొలగింపు కారణంగా ఆచారి వీధి, రాయాజీ వీధి, ముంగమూరి వారి వీధి, ట్రంక్ రోడ్డు, పోస్ట్ ఆఫీస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 కేవీ హరనాథపురం సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల పనుల కారణంగా హరనాథపురం, పినాకిని అవెన్యూ, ఆకుతోట, సర్వేపల్లి కాలువకట్ట, చిల్డ్రన్స్ పార్క్, అయోధ్య నగర్, మధురా నగర్, అపోలో హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 కేవీ సరస్వతీ నగర్ సబ్ స్టేషన్ నందు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మెయింటెనెన్స్ పనుల కారణంగా సరస్వతీ నగర్, రామ్ నగర్, ఓల్డ్ మిలటరీ కాలనీ, క్రాంతి నగర్, టెక్కేమిట్ట పరిసర ప్రాంతాలలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 కేవీ ఇరుకాలమ్మ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ శాంతి నగర్ ఫీడర్ మరమ్మత్తుల పనుల కారణంగా శాంతి నగర్, బట్వాడి పాలెం సెంటర్, రామయ్య బడి వీధి, ఏసీబీ ఆఫీస్ పరిసర ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం. శ్రీధర్ తెలియజేశారు.

## శ్రీగురప్ప స్వామికి వరలక్ష్మీ వ్రత ప్రత్యేక పూజలు



**వింజమూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త :** వింజమూరు నడిమూరు నందు వేంచేసి యున్న శ్రీగురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ అమ్మవారికి వరలక్ష్మీ వ్రతంను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. శుక్రవారం ఆలయ నిర్వాహకుడు జి. గురవారెడ్డి ఆధ్వర్య ంలో స్వామివారికి అమ్మవార్లకు ఉదయాన్నే ప్రత్యేక అభిషేకములు జరిపించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించి కాయ కర్పూరం చెల్లించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. కార్యక్రమాలను గురువారెడ్డి పర్యవేక్షించారు.

## కృష్ణపట్నం దేవస్థానంలో చైర్మన్‌గా మావిడాల శ్రీనివాసులు



**ముత్తుకూరు, ఆగస్టు8, ప్రభాతవార్త:** కృష్ణపట్నం దేవస్థానాలకు చైర్మన్‌గా మామిడాల శ్రీనివాసులు పేరును ఖరారు చేయడం జరిగిందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమి ౼ ండ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్‌తో పాటు ట్రస్ట్ ఏర్పడి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఏ ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా ఆలయ అభివృద్ధి. కమిటీ కీలకపాత్ర వహిస్తుందన్నారు ఆయనతో పాటు టిడిపి నాయకులు ఉన్నారు.

## రైల్వే గేట్ వద్ద వర్షపు నీరు నిలిచిన సమస్యపై తక్షణ చర్యలు



**నెల్లూరు రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 27వ డివిజన్ కొండయపాలెం రైల్వే గేట్ వద్ద నిన్నటి రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డు పై నీరు నిలిచిపోయిన సమస్యపై శుక్రవారం ఉదయం టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రంగంలోకి దిగారు. వర్షపు నీరు నిలిచిపోయిన ప్రాంతాన్ని నగర కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన గిరిధర్ రెడ్డి, తక్షణమే రైల్వే శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారానికి అవగాహన కల్పించారు. నగర కార్పొరేషన్, రైల్వే శాఖలు సంయుక్తంగా పరిశీలన చేసి, స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ శాశ్వత పరిష్కారం కోసం ఇప్పటికే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రైల్వే అధికారులతో చర్చించారు. చాలా త్వరలో కొండాయపాలెం, బీవీ నగర్ రైల్వే గేట్ల వద్ద అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ భీమినేని మురహరి, టీడీపీ నాయకులు వేణుంబాక సుధాకర్ రెడ్డి, సాజిద్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జనసేన నేతలు



**వరికుంటపాడు, ఆగష్టు8, ప్రభాతవార్త:** మండలంలోని యర్రంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు కేశవ దంపతులను ఉదయగరి నియోజకర్గ జనసేన పిఒసి నేత కొట్టే వెంకటేశ్వర్లు మండలాధ్యక్షుడు రసూల్ ఫఠాన్‌లు ఆశీర్వదించి వస్త్రాలను అందజేశారు. అలాగే తొటలచెరువుపల్లి జనసేన నాయకుల కోరికమేరకు స్థానిక ముస్లిం సోదరికి పెళ్ళికానుకగ 10వేల రూపాయలను కొట్టే వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగ కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతు జనసేన అదినాయకత్వం అడుగుజాడల్లో నడుస్తు ఉదయగిరి నియో జకవర్గంలో వున్న జనసేన కార్యకర్తలకు తాను ఎల్లప్పుడు అండగవుంటానని తెలిపారు. ఈకార్య క్రమంలో జనసైనికులు నిమ్మలపల్లి రామచైతన్య, కిరణ్, సుంకే మల్లికార్జున సుంకె వెంకట్, సుంకె నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ గా కనపర్తి మాల్యాద్రి బాధ్యతలు స్వీకరణ



**లింగసముద్రం ఆగస్ట్ 8, ప్రభాతవార్త:** మండల విద్యా శాఖాధికారి1 గా కనుపర్తి మాల్యాద్రి మండల అభివృద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు సమక్షంలో శుక్రవారం ఉదయం విధులలో చేరారు. ఇటీవల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లను మండల విద్యాశాఖ అధికారులుగా నియమించే క్రమంలో కొండేపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎస్.ఏ తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న కె. మాల్యాద్రిని లింగసముద్రం మండల ఎం. ఈ. ఓ1 గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని, అందుకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

## విరువూరు మీసేవ వరికుంటపాడులో ఏర్పాటు

**వరికుంటపాడు, ఆగష్టు8, ప్రభాతవార్త:** మండలంలోని విరువూరు గ్రామంలో వున్నటువంటి మీసేవా కేంద్రం వరికుంటపాడుకు బదిలీచేసి ఏర్పాటుచేస్తున్నట్లు మీసేవ నిర్వాహకుడు తాళ్ళూరి చిన్నయ్య తెలిపాడు. విరువూరులో వున్న మీసేవాకేంద్రం వద్దకు ప్రజలు రావడానికి సరైన రవాణ సౌకర్యం లేక ఇబ్బందిపడుతుండడంతోపాటు నెట్‌వర్కు సదుపాయం లేదని దీంతో సకాలంలో సర్వీసులు అందించ లేకపోతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసమస్యలను ఉన్నతాదికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కా రంకోసం అడుగగ స్పందించిన అదికారులు వరికుంటపాడుకు మీసేవను బదిలిచేస్తున్నట్లు ఆదేశాలు ఇచ్చారు. దీంతో వరికుంటపాడులో మీసేవను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

## గంగవరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



**కోవూరు, ఆగసు8 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలో ప్రస్తుతం నెలకొని ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు వేగవంతం అయ్యాయి. ఇటీవల గంగవరం గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు, పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి ఈ విషయాన్ని కోవూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఆమె స్పందించి జలజీవన్ మిషన్ కింద గంగవరం గ్రామానికి 29 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టనున్న పనులను పరిశీలించేందుకు శుక్రవారం కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు లక్ష్మీనరసారెడ్డితో ప్రస్తుతం వరికోతలు సమీపిస్తున్నందున చేపడుతున్న పనులను ఒక నెల రోజుల పాటు వాయిదా వేయాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసారెడ్డి 10 రోజుల్లో వరికోతలు ప్రారంభం అవుతాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని చేపట్టనున్న పనులు సెప్టెంబర్‌కు వాయిదా వేయాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు డీఈ స్పందిస్తూ సెప్టెంబర్ 20 తర్వాత ఈ జలజీవన్ మిషన్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు గ్రామస్తులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఎగువ పల్లిపాలెం గ్రామంలో మరో బోరు ఏర్పాటు చేయాలని డీఈ దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చైతన్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇర్షద్, రైతులు శ్రీహరిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గోపిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఆగసు8 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో శ్రావణ మాసంలో వచ్చే వరలక్ష్మి వ్రతం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మనో హర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అనంతరం పెద్ద సంఖ్యలోమహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్తలు ఆలూరు అనిల్‌రెడ్డి, ఆలూరు శ్రీనివాసులురెడ్డి, భక్తులు ఉన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కోవూరు, ఆగసు8 ప్రభాతవార్త :** కోవూరులోని టీఎన్‌సీ కళాశాల సమీపంలో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాస వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయంలో అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు మహిళా భక్తులకు వరలక్ష్మి వ్రతం విధానాన్ని వివరించి భక్తిశ్రద్ధలతో సామూహికంగా పూజలు నిర్వహించేలా తగు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులందరికీ ఆలయ చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ప్రగతి చారిటీస్ బధిరీల పాఠశాలలో
## విద్యార్థులకు విందు భోజనం




**బుచ్చి ఆగష్టు 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రగతి చారిటీస్ బదిరీల పాఠశాలలో డాక్టర్ కాటా హరి షికుమార్‌రెడ్డి కార్డియో సర్జన్ బెంగూళూరు, డాక్టర్ తరుణి పూజితారెడ్డి స్పెషలిస్టు బెంగుళూరు కాగా ఆ యన పుట్టిన రోజు ఈ సందర్భంగా బదరీలైన విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ విందు భోజనం డాక్టర్ మామ ,అత్త తుమ్మల శ్రీనివాసులరెడ్డి, ఆదిశేషమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి దంపతులు మాట్లాడుతు బదరీలైనటు వంటి పిల్లలకు విందు భోజనం ఏర్పాటు చేస్తే ఎంతో తృప్తిగా ఉందని అన్నారు. మాఅల్లుడు హరీష్‌కుమార్‌రెడ్డి ఈకార్యక్రమం గురించి తెలియజేయగానే ఎంతో సంతోషించారని అన్నారు. మన ఇండ్లలో జరిగే శుభకార్యాలలో ఇటువంటి బిడ్డలను కూడా మనబిడ్డలు లాగా అనుకోనివారికి ఇటువంటివి చేస్తేబాగుంటుందని, పలువురు ఇటువంటివి చేయాలనిశ్రీనివాసులురెడ్డి, ఆదిశేషమ్మకోరారు. విద్యార్థులచేత ప్రత్యేకంగావరలక్ష్మీవ్రతంకూడాచేయించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నారు

## కపిర రేవతి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త – వైద్యం** టీడీపీ నగర మహిళా అధ్యక్షురాలు కపిరా రేవతి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ రేవతి నివాసానికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబసభ్యులతో మాట్లాడారు. సానుభూతి తెలిపారు. రేవతి తల్లి లలితమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నమ్ముకున్న వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## శంకరతీర్థం అపరకర్మక్రతు భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలి, ఆగష్టు 8, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని పాత శివాలయంవద్ద నూతనంగా నిర్మించిన శివశంకరతీర్థం , అపరకర్మక్రతు భవనాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. అద్దె ఇళ్ళల్లో వుండే వ్యక్తు మృతి చెందినపుడు వారి మృతదేహాన్ని ఆయింటి యజమాని ఆయింటివద్ద ఉంచడానికి లేకుండ చేసేవారని వారికి సరైన ఒక వేదికలేక పడుతున్న ఇబ్బందులు కూడ తానుగుర్తించి ఒక భవనాన్ని నిర్మిస్తానని ఎన్నికలముందు హామికూడ ఇచ్చానని అన్నారు. తాము తలచిన కార్యం శివుని ఆజ్ఞతో ఎంతోమంది దాతల సహకారంతో ఒక పెద్దభవనాన్ని ఏర్పాటుచేశామన్నారు. మృతదేహాన్ని వుంచుకోవడం కర్మక్రతువులు నిర్వహించుకోవడం వంటి ఇబ్బందులు పూర్తిగ తొలగిపోయాయని తెలిపారు. ఇంతమంచి కార్యక్రమానికి సహకరించిన దాతలం దరికి మనస్పూర్తిగా అభినందిస్తున్నానని ఇలాంటి మంచి కార్యాక్రమాలు మునుముందు మరెన్నో నిర్వహించి కావలి ప్రజలకు మేలుచేకూర్చాలని ఇలాంటి కార్యక్రమాలకు తగిన సహకారం అందించేందుకు ఎపుడు సిద్దంగ వుంటానని పేర్కొన్నారు. దాతలను ఈ సందర్బంగా ఎమ్మెల్యే దగుమాటి దుశ్శాలువాలతో ఘనంగ సత్కరించారు.

## పశుగణాభివృద్ధి అంశాలపై చైర్మన్ సమీక్ష



**కోవూరు, ఆగను8 ప్రభాతవార్త** : రాష్ట్రంలోని గుంటూరులో ఉన్న ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్రంలోని పలు జిల్లాల డీఎల్‌డీఏ చైర్మన్‌లతో సంస్థ రాష్ట్ర చైర్మన్ జి. విజయకుమార్ ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ తీసుకుంటున్న పలు అంశాలపై చర్చించారు. రానున్న రోజుల్లో జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని డీఎల్‌డీఏ కార్యాలయాలను సందర్శించి పశు గణాభివృద్ధికి తీసుకోవాల్సి న చర్యలపై వారి దృష్టికి తీసుకువస్తామన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీఎల్‌డీఏ చైర్మన్లు పాల్గొన్నారు.

## పలువురి ప్రముఖులను కలసిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, ఆగషు8, ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కావలి మాజీ శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం డిల్లీలోని పార్లమెంటు భవనం నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డిని, ఆళ్ళ ఆయోధ్యరామిరెడ్డిని, తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి, అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనూజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసివారితో పలు విషయాలు చర్చిం చారు. ఆయన వెంట వైసిపి కావలి పట్టణ అద్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ పేరం వెంక టేశ్వర్లు వున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనం పట్టివేత

**- కోవూరులో ఇదీ సంగతి**






**కోవూరు, ఆగను8 ప్రభాతవార్త :** కోవూరులోని ముంబయి జాతీయ రహదారి సాలుచింతల సెంటర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఆత్మకూరు వైపు నుంచి కోవూరుకు అక్రమంగా రేషన్ బియ్యం రవాణా చేస్తున్న 407 వాహనాన్ని సివిల్ సప్లయిస్ డీటీ బాలకోటమ్మ, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్‌ల ఆధ్వర్యంలో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వెంటనే ఈ వాహనాన్ని కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించి అక్కడి తనిఖీ చేయగా మొత్తం 190 బస్తాల బియ్యం ఉన్నట్లు అధికారుల పరిశీలనలో వెల్లడైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతసాగరం నుంచి కోవూరు మండలంలోని రైస్ మిల్లుకు ఈ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు జిల్లా సవిల్ సప్లయిస్ అధికారుల ఆదేశాల మేరకు పట్టుబడిన రేషన్ బియ్యం వాహనాన్ని నిశిత పరిశీలన చేసి రేషన్ బియ్యం అని నిర్ధారించుకున్న తర్వాత సివిల్ సప్లయిస్ గోదాముకు తరలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ అధికారులు, పోలీసులు ఉన్నారు.

## కలుగోళశాంభవి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీవ్రతం



**కావలి, ఆగష్టు8, ప్రభాతవార్త:** కావలి గ్రామదేవత కలుగోళశాంభవి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతం అత్యంత భక్తిశ్రద్దలతో వైభవంగ జరిగింది. ఈవరలక్ష్మీవ్రతాని కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేసి తీర్దప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో జరుగుతున్న సామూహిక వరలక్ష్మీవ్రత పూజలను ఆయన తిలకించా రు .అమ్మవారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరికి వుండాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అద్యక్షుడు కుత్తికొండ కిషోర్‌బాబు ,ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎంఎంసి మాజీ చైర్మన్ మలిశెట్టి వెంక టేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ మలిశెట్టి విజయ లక్ష్మి, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాద్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు, రియల్‌టర్ జనిగర్ల మహేంద్రయాదవ్, క్లష్టర్ ఇన్‌చార్జ్ తిరివీది ప్రసాద్, ఇఒ రాధాకృష్ణ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## రూరల్ అభివృద్ధికి టీడీపీ శంకుస్థాపనతో నాంది

**- 29వ డివిజన్‌లో రూ. 22.20 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ పనులు ప్రారంభం**



**నెల్లూరు రూరల్, ఆగస్టు 8, ప్రభాత వార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 29వ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగరంలో రూ. 22.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు మరియు సీసీ డ్రైన్లకు శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం స్థానికంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్థానిక ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతోంది అని తెలిపారు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత 29వ డివిజన్ అభివృద్ధికి ఇప్పటికే కోటి 89 లక్షల రూపాయల నిధులు కేటాయించాం అని పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిరంతరం శ్రమి స్తున్నారు. ఆయనకు ప్రజల ఆశీస్సులు అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా క్లస్టర్ ఇంచార్జ్‌లు కనపర్తి గంగాధర్, సాబీర్ ఖాన్, కో క్లస్టర్ ఇంచార్జ్ తిప్పిరెడ్డి మమతారెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ అస్లాం, దివ్యాంగుల విభాగం అధ్య క్షుడు ఖాదర్ బాషా, టి.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు జహీర్, 29వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు గుద్దేటి చెం చయ్య, బీజేపీ నాయకులు మోగరాల సురేష్, టిడిపి నాయకులు జిలాని, మౌలాలి, కుమార్, పావళ్ళ ప్రసాద్, జయరామ్, సాయిరెడ్డి, సురేష్ రెడ్డి, కమ్రుద్దీన్, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ముత్తుకూరు - కృష్ణ పట్నంలో
## కళ్యాణ మండపాలు నిర్మిస్తాం

**- శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయఆదాయం పెంచుతాం**

**- ఆలయ కమిటీ చైర్మన్‌గా ఖరారైన మామిడాల శ్రీనివాసులు : ఎమ్మెల్యే**



**ముత్తుకూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో వున్న నిధులపై వచ్చే వడ్డీతో ముత్తుకూరులో, కృష్ణ పట్నంలో కళ్యాణ మండపాలు నిర్మించడానికి చర్యలు తీసుకున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కృష్ణపట్నం టిడిపి సీనియర్ నాయకులు బోనిగి ఆనందయ్య, రాగల శివకృష్ణ దేవస్థానాల చైర్మన్ మావిడాల శ్రీనివాసులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. వరలక్ష్మివ్రతం సందర్భంగా సోమిరెడ్డికి అర్చకులు గోడలి నగేష్ శర్మ ప్రత్యేక పూజలను నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లా డుతూ శ్రీ వేణుగోపాల స్వామివారికి వున్న సుమారు 400 ఎకరాల భూములను 1956లో భూసేకరణలో ఎకరాకు వెయ్యి రూపాయలు చొప్పున 4 లక్షల రూపాయలుపైన ఆదాయం వచ్చిందన్నారు. అంతే కాకుండా 60 కిలోల బంగారం వుందన్నారు. అంతే కాకుండా 1996లో సిజీ ఎఫ్ నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో తాను చర్చించి తెప్పించడం జరిగిందన్నారు. అయితే ఆలయంలో దీప దూప నైవేద్యం, కైకర్యాలకు ఈ నిధులు వెచ్చించ్చాల్సి వుందన్నారు. అలాగే కాకుండా ఈ నిధులు వెచ్చించకుంటే ఆదాయంలో కొంత భాగం పన్నులు రూపంలో చెల్లించ్చాల్సి ఉంటుందన్నారు. అందువల్ల శ్రీ స్వామి వారి నిధులపై వచ్చే వడ్డీతో ముత్తుకూరు, కృష్ణ పట్నం పోర్టు సమీపంలో కళ్యాణ మండపాలు నిర్మించడానికి స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. దీంతో ఈప్రాంతం లోని వారు ఎక్కడో వున్న నెల్లూరు, ఇతర ప్రాంతాలకు వెళ్లి పెళ్లిళ్ల చేసుకునే అవసరం ఉండదన్నారు. అంతే కాకుండా ఆయా కళ్యాణ మండపాల నుంచి వచ్చే ఆదాయం కూడా స్వామి వారికి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇదే విషయాన్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి తగుచర్యలు చెప్పడతామన్నారు. అయితే రాజధాని హైదరాబాద్‌కు తరలి వెళ్లకుండాస్వామి వారు అడ్డుపడి కాపాడడం వల్ల సుమారు వంద కోట్ల రూపాయలు, 60 కేజీల బంగారం స్వామి వారికి చెందాయన్నారు. అందులో ఒక్క రూపాయి కూడా ఇతర కార్యక్రమాలకు చెందకుండా స్వామి వారికే చెందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ అధ్యక్షులగా మామిడాల శీనయ్య, కమిటీని నియమించడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ కమిటీ స్వామి వారికి, భక్తులు సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తుందన్నారు. స్వామి వారి ఆస్తులు కాపాడడం, భక్తులు సేవలో ఈ కమిటీ పనిచేస్తోందే తప్ప ఒక్క రూపాయి కూడా స్వామి వారి ఆదాయం దుర్వినియోగం చేయదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పగడాల సతీష్, కలిశెట్టి శేఖర్, పసుపులేటి గోవిందయ్య, తొండమనాటి వెంకటాద్రి, పెద్దపాలెం హరి ప్రసాదు, కరణం బాబు, అరకట్టపాలెంకాపు గోవిందయ్య, వావిళ్ళ వెంకట రమణయ్య, అక్కయ్య గారి మొలకయ్య, రామనగర్ మల్లికార్జున, వాకాటి చంగయ్య, పురిని మహేష్. పల్లికొండ సీనయ్య, కావలి విజయ్ కుమార్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు కృష్ణపట్నం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వధవు డా॥ప్రతిభను ఆశీర్వదించిన ప్రముఖులు



**వలేటివారిపాలెం ఆగష్టు 8, ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతంలోని పేదకుటుంబానికి చెందిన డాక్టర్ ప్రతిభ వైద్యవృత్తిలో ఉన్నతస్థాయికి చేరడం హర్షించదగ్గపరిణామమని మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. శుకృవారం ఆయన డాక్టర్ ప్రతిభ వివాహసందర్భంగా ఆమెను కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వలేటివారిపాలెం మండలంకి చెందిన సీనియర్ పా త్రికేయులు వార్త రిపోర్టర్ కెసిహెచ్ రమణయ్య కుమార్తె డాక్టర్ ప్రతి భ వైద్యవిద్యలో ఉన్నతస్థాయికి చేరారు. వేలూరు సీఎంసీలో జనరల్ సర్జరీలో సూపర్‌స్పెషాలిటీ చేస్తున్నారు. ఈ నెల 9న ఆమెకు బా పట్ల జిల్లా రేపల్లె పట్టణానికి చెందిన డాక్టర్ అవి నాష్‌తో వివాహం జరగనుంది. ఈ నేపద్యంలో వధువు తండ్రి సీనియర్ జర్నలిస్టు కామేపల్లి రమణయ్య విజ్ఞప్తి మేరకు మాజీమంత్రి కందుకూరులోని వధువు స్వగృ హంలో డా॥ ప్రతిభను కలిసి అక్షింతలు వేసి ఆశీర్వ దించారు.

ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ వైద్యులుడా॥ గుండవరపు వెంకటేష్, కంటివైద్యని పుణులు సౌమ్యస్రవంతి, ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ శ్రీనివా సరావు, సీఐ శ్యాంప్రసాద్, పశు సంవరకశాఖ సహాయ సంచాలకులు డా॥ కెవి బ్రహ్మా య్య, డా॥చెన్నకేశవులు ,డా॥ సుధాకర్, పశువైద్యా ది. కారి అనుపమ, మాలకొండ ఆలయ మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, తెదేపా మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, తెదేపా నేతలు మాదాల మాల్యాద్రి, కామినేని అశోక్, నల్లబోతుల వెంకట రావు, కొండలరావు, బెంగులూరు నర సింహం, ఎంపీటీసీలు వలేటి నరసింహం, చింతలపూడి రవీంద్ర, కాకుమాని ఆంజనేయులు, వైసీపీ మండల అధ్యక్షుడు అనుమోలు లక్ష్మినరసింహం, వైసీపీ నేతలు గుత్తా గోపి, ఇరపని అంజయ్య, రోళ్లపాడు శివరా మిరెడ్డి, రాదాకృష్ణ, టెలికాం డైరక్టర్ గుర్రం మాల్యాద్రి, అసిస్టెంటు ఇంజనీర్లు సిహెచ్ శ్రీనివాసరావు, నాగరాజు, సర్పంచ్‌లు సతీష్ ,వింజం వెంకటేశ్వర్లు ,సీనియర్ జర్నలిస్టులు కె. హరిబాబు, ఎన్ కోటేశ్వరరావు, యూ. మాధవరావు, నాయుడు మాల్యాద్రి, బి. ప్రసాదరావు, కె. మల్లికార్జునరావు, నరసింహరావు, వార్త రమేష్, చక్కా కేశవులు, మాల్యాద్రితోపాటు వలేటివారిపాలెం, కందుకూరు లింగసముద్రం వివిధ శాఖల అధికా రులుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నారాయణ విద్యా సంస్థల్లో వైభవంగా వరలక్ష్మి వ్రతం వేడుకలు

**- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన విద్యార్థులు**



**నెల్లూరు, ఆగస్టు8 ప్రభాతవార్త–విద్య** నగరంలోని ధనలక్ష్మి పురం నందుగల నారాయణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల ఆద్య భవన్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏజీఎంలు రవివర్మ, శ్రీనివాసులు రెడ్డి ప్రిన్సిపల్ నాగమణి, సుప్రజ, అధ్యాపకులు విద్యార్థులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. అనంతరం వ్రత విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సూచనల మేరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసేందుకు ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ము ఖ్యంగా రెసిడెన్షియల్ క్యాంపస్‌లో బాలికలు వారి తల్లిదండ్రులకు దూరంగా ఉన్నప్పటికీ తెలుగు పండగలను ఎక్కడున్నా ఆచరించాలన్న సదుద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు పండుగ యొక్క విశిష్టత తెలియ జేయడమే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించేలా వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం అర్చక స్వాములు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి కథా సారాంశాన్ని తెలియజేసి విద్యార్థులకు సిబ్బందికి తీర్థ ప్రసాద వినియోగాలు అందజేశారు.



## బంగారు చీరతో దర్శనమిచ్చిన వాసవీ కన్యకా పరమేశ్వరి



**కోవూరు, ఆగసు8 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రావణమాసంలో వచ్చే వరలక్ష్మి వ్రతం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా అమ్మవారు బంగారు చీరతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఉపా ధ్యక్షుడు సీహెచ్ వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి రమేష్‌బాబులు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అందించారు.

## కప్పిర రేవతిని పరామర్శించిన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి



**నెల్లూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త – వైద్యం** తెలుగు దేశం పార్టీ మహిళా నాయకురాలు కప్పిర రేవతి తల్లి లలితమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి గురువారం రాత్రి ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. తల్లి లేనిలోటు తీర్చలేనిదని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశార. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో
## 45 లక్షలతో సిమెంట్‌రోడ్డు నిర్మాణం




**సంగం ఆగష్టు 8 ప్రభాతవార్త** సంగం మండలం మక్తాపురం గ్రామంలో దేవాదేయాశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి సహకారంతో 45 లక్షల తో సిమెంట్‌రోడ్డు మంజూరు అయినట్లు తెలుగుదేశం నాయకులు చెన్నూరు మోహన్‌రెడ్డి, ఉప్పలమూర్తి సునీల్‌కుమార్‌రెడ్డి, బోజ్జా కుష్వంత్‌రెడ్డి తెలిపారు. ఈరోడ్డు నిర్మాణం చేయడం వల్ల గ్రామంలో ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణాన్ని పంచాయితీరాజ్ డిఇ, ఏఇ రామయ్య పరిశీలించారు. ఈకార్యక్రమంలో సెక్రటరీలు అరుణా, ప్రసాద్, కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి తదితరులున్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో వరలక్ష్మీవ్రతం



**బుచ్చి ఆగష్టు 8 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడ లోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షి తాయి సన్నిధిలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహిం చారు. శ్రావణ వరలక్ష్మీగా అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలందరు సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. ఉదయంగంగా కామాక్షి సమేత శ్రీమల్లికార్జునస్వామి, నిత్య కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్య నిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి త్రాగునీరు, క్యూలైన్, అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.